మెగాస్టార్‌చే ట్రైలర్ ఆవిష్కరణ

ఆలీ సమర్పణలో ఖయూమ్, తనిష్క్, రాజన తదితరులు కీలకపాత్రల్లో నటించిన చిత్రం దేశంలో దొంగలుపడ్డారు.. సారా క్రియేషన్స్ పతాకంపై రూపొందిన ఈచిత్రం ట్రైలర్‌ను మెగాస్టార్ చిరంజీవి విడుదల చేశారు.. ఆయన మాట్లాడుతూ, దేశంలో దొంగలుపడ్డారు.. ట్రైలర్ ఆవిష్కరించటం సంతోషంగా ఉందన్నారు. దీనికి కారణం నా చిరకాల మిత్రుడు ఆలీ సోదరుడు ఖయ్యూం ఇందులో ప్రధానపాత్ర పోషించటం చూసి తనకు ఓ గుడ్ ఇంప్రెషన్ వచ్చిందన్నారు.. డైరెక్టర్ గౌతమ్ తొలిసారిగా డైరెక్టుచేస్తున్నప్పటికీ ట్రైలర్ చూసిన తర్వాత ఓ సీనియర్ డైరెక్టర్ హ్యాండిల్ చేసినట్టుగా అన్పించిందన్నారు..

దుబాయ్‌లోప్రారంభమైన సైమా అవార్డులు 2018 వేడకలో కీర్తిసురేష్

ఈనెల 19న శ్రీ త్యాగరాయ గానసభలో డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు 95వ జయంతి మహోత్సవం నిర్వహించనున్నట్టు రసమయి నిర్వహించనుంది.. సాయంత్రం 6 గంటలకు జరిగే కార్య క్రమంలో అక్కినేని ఆలోచనలు సంస్కృత అనువాద గ్రంథం అక్కినేని అనుచింతనాని ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా భారత ప్రభుత్వ పోస్టల్ శాఖ (తెలంగాణ రాష్ట్రం), రూపొందించిన అక్కినేని ప్రత్యేక తపాలా చంద్రిక (అక్కినేని స్పెషల్ పోస్టల్ కవర్) ఆవిష్కరణ కూడ ఉంటుందన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తమిళనాడు మాజీ గవర్నర్ కె.రోశయ్య, ఎపి శాసన మండలి మాజీ చైర్మన్ డాక్టర్ ఎ. చక్రపాణి, చీఫ్‌పోస్ట్ మాస్టర్ జనరల్ బ్రిగేడియర్ బి.చంద్రశేఖర్, డాక్టర్ బి. వాణీదేవి, డాక్టర్ ఎఎస్ నారాయణ, రావి కొండలరావు, డాక్టర్ కెవి కృష్ణకుమారి, జివిఎన్ రాజు, పాల్గొంటారని తెలిపారు. ఇదే కార్యక్రమంలో మహానటులు అక్కినేని సంగీత రూపక ప్రదర్శన ఉంటుందన్నారు. డాక్టర్ ఎం.కె. రాము రచించినట్టు

రసమయి ఆధ్వర్యంలో జయంతి వేడుక



మాస్ పవర్ ఆడియో

శివ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్‌పై శివ జొన్నలగడ్డ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రం మాస్ పవర్.. వినాయక చవితి సందర్భంగా ఈచిత్రంలో వినాయకుడుపై రూపొందించిన పాటను ఇటీవల విడుదల చేశారు. ప్రసన్నకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ప్రస్తుత పరిస్థితుల్లో ఒక సినిమా చేసి విడుదల చేయటమనేనది చాలా కష్టమైన పని అని అలాంటిది వరుసగా శివ సినిమాలు చేస్తూ విజయంసాధిస్తూ వస్తున్నాడని అన్నారు.. నిర్మాత శివ మాట్లాడుతూ, పండుగ ముందు రోజు పాటను విడుదల చేశామని అన్నారు. కార్యక్రమంలో నటి సందీప్తి, తదితరులు పాల్గొన్నారు.. శివ జొన్నలగడ్డ, సందీప్తి, ప్రియ, ప్రియాంక హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈచిత్రంలో తక్కల సంజయ్ నాయుడు, వీరవిద్యసాగర్‌మేరు, మామిడాలి రామయ్య తదితరులు నటిస్తున్నారు.

ప్యార్ ప్రేమ కాదల్

ప్రముఖ తమిళ సంగీత దర్శకుడు యువన్ శంకర్ నిర్మాతగా మారి నిర్మించి చిత్రం ఫ్యార్ ప్రేమ కాదల్.. తమిళనాడు విజయం సాధించిన ఈచిత్రం త్వరలో తెలుగు ప్రేక్షకులను పలకరించబోతోంది.. శ్రీ తిరుమల ప్రై.లి. బ్యానర్‌లో సుప్రసిద్ధ నిర్మాత , దర్శకుడు తమ్మారెడ్డి భరధ్వాజ సమర్పణలో నిర్మాతలు యువన్ శంకర్ రాజా, విజయ్ మోర్వనేని కలిసి తెలుగు ప్రేక్షకులకు అందిస్తు న్నారు.. ఎలన్ డైరెక్షన్‌లో హరీష్ శంకర్, రైజ విల్సన్ హీరో హీరోయిన్లుగా నటించిన ఈచిత్రం కళాశాల నేపథ్యంలో జరిగే ప్రేమ కథ . ఎలన్ రచించి దర్శకత్వం వహించిన ఈ చిత్ర కథ, ప్రేమలోని భావోద్వేగాలు ప్రేక్షకులను సమ్మోహితులను చేస్తాయంటున్నారు. అక్టోబర్‌లో ప్రేక్షకుల ముందుకు వస్తుందని చిత్ర దర్శక , నిర్మాతలు తెలిపారు.

మరిన్ని సినిమా వార్తలకు
www.vaartha.com
క్లిక్ చేయండి

డిసెంబర్ 21న యాత్ర

దివంగత సిఎం వైఎస్ఆర్ జీవితచిత్రను ఆధారంగా చేసుకుని యాత్ర పేరుతో చిత్రం నిర్మిస్తున్న సంగతి తెలిసిందే.. వైఎస్ రాజకీయ జీవితంలో పాదయాత్ర కీలకఘట్టం. ఆ సమయంలో జరిగిన ముఖ్య సంఘటనల సమాహారమే ఈ యాత్ర. మలయాళ స్టార్ మమ్ముట్టి వైఎస్ పాత్రలో జీవిస్తున్నారు ఇప్పటికే విఉడదల చేసిన ఫస్ట్‌లుక్ టీజర్‌థో ఈ విషయం స్పష్టమైంది.. మొదటి సింగిల్ సాంగ్‌తో యాత్ర స్టోరీ లోని హై ఇంటెన్సిటీ చూపించారు. ఆనందో బ్రహ్మ వంటి సూపర్‌హిట్ చిత్రాన్ని అందించిన దర్శకుడు మహి వి రాఘవ్ ఈ బయోపిక్‌ను తెరకెక్కిస్తున్నారు. 70 ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ అత్యంత భారీ హ ంగులతో యాత్ర చిత్రాన్ని నిర్మింస్తోంది.. శివ మేక సమర్పకుడు.. జగన్ బర్త్‌డేకానుకగా ఈచిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



రహస్యం ఫస్ట్‌లుక్

భీమవరం టాకీస్ అధినేత తుమ్మలపల్లి రామసత్యనారాయణ మంచి షార్ట్‌ఫిల్మ్ టీ అయినటువంటి సాగరశైలేష్‌కు అవకాశమిచ్చి.. సెన్సేషన్ డైరెక్టర్ వివి వినాయక్ చే రహస్యం మూవీ ఫస్ట్‌లుక్, పోస్టర్‌ను లాంచ్ చేశారు.. ఈచిత్రానికి సంగీతం కబీర్ రఫీ అందించారు..కథ, స్క్రీన్‌ప్లే దర్శకత్వం సాగరశైలేష్...సాగర్ శైలేష్ హీరోగా, రితిక హీరోయిన్‌గా ఒక ముఖ్యమైన పాత్రలో జబర్దస్త్ అప్పారావు తదితరులు నటించారు..

రవిబాబు 'అదిగో'

ఎఫ్లయింగ్ ఫ్రాగ్స్ ప్రొడక్షన్ బ్యానర్‌పై సురేష్ ప్రొడక్షన్స్ సమర్పణలో పంది పిల్లను లీడ్‌రోల్‌గా చేసుకుని సబ్జెక్టును క్రియేట్ చేసిన క్రేజీ డైరెక్టర రవిబాబు తాజా చిత్రం అదిగో.. రెండున్న రసంవత్సరాల క్రితం మొదలైన ఈచిత్రం ట్రైలర్ ప్రేక్షకుల ముందకు వచ్చింది.. రవిబాబు మాట్లాడుతూ, పంది పిల్లతో సినిమానా? ఫైనాన్షియల్ ప్రాబ్లమ్స్‌లో ఉన్నావా? మానసిక పరిస్థితి బాగానే ఉందా? అంటూ ఎన్నో కాన్వాగేషన్స్ మధ్య సినిమా ప్రారంభమైందన్నారు. ఈసినిమా రెండున్నర ఏళ్లు క్రితం మొదలైందని అన్నారు. 3డి పందిపిల్లను రియల్ పందిపిల్లగా కన్వెర్ట్ చేయటానికి ఇంతటైం పట్టిందన్నారు గ్రాఫిక్స్ ఎక్కువగా ఉండటంతో ఎక్కువ సమయం తీసుకోవాల్సి వచ్చిందన్నారు. .ఈ చిత్రానికి మ్యూజిక్ అందించిన ప్రశాంత్ వర్మ డెబ్యూ మూవీ అన్నారు కానీ అదిగో ఆలస్యం అవటంతో తనకు ఇది 5వ సినిమా అయ్యిందన్నారు. ప్రస్తుతానికి ఈచిత్రం షూటింగ్ పూర్తయిందన్నారు. త్వరలో ఆడియోతో ముందుకు వస్తామని అన్నారు. నిర్మాత సురేష్‌బాబు మాట్లాడుతూ, ఇండస్ట్రీలో యానిమల్స్‌తో తీసిన సినిమాలన్నీ సూపర్‌హిట్‌గా నిలిచాయన్నారు. తమిళంలో కూడ విడుదల అవుతోందన్నారు. ఇందులో పాటలు బాగున్నాయని, టైటిల్ సాంగ్ అయితే అద్భుతంగా వచ్చిందన్నారు.. మంచి హోప్‌తో ఉన్నామన్నారు. త్వరలో ఆడియో విడుదల చేసి, సినిమాను సమ్మర్‌కు విడుదల చేస్తామని తెలిపారు.. పందిపిల్ల లేకుండానే ఉన్నట్టుగా క్రియేట్ చేసి సింగిల్ టేక్‌లో అవుట్‌పుట్ తీసుకున్నామన్నారు. చాలా బాగా వచ్చిందని. విజువల్ ఎఫెక్ట్ చీఫ్ సూపర్‌వైజర్ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ప్రశాంత్ వర్మ, భాస్కరభట్ల తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ సాంగ్‌లో

ఆర్ఎక్స్ 100 సక్సెస్‌తో ఓవర్‌నైట్‌లో సెన్సేషనల్ హీరోయిన్‌గా మారిపోయింది పాయల్ రాజ్‌పుత్.. తన బోల్డ్‌నెస్ గ్లామర్‌తో కేవలం ఒకే ఒక్క సినిమాతో ఇండస్ట్రీ చూపును తనవైపునకు తిప్పుకుంది బ్యూటీ.. కాగా తాజా సమాచారం ప్రకారం ఈ హీరోయిన్ గురించి ఓ ఆసక్తికరమైన విషయం తెలిసింది.. పాయల్ రాజ్‌పుత్ ఓ స్పెషల్ సాంగ్‌లో నటించేందుకు అంగీకరించినట్టు తెలుస్తోంది.. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ , తేజ కాంబినేషన్‌లో కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఓ సినిమా రాబోతోంది.. కాగా పాయల్ ఈసినిమాలో స్పెషల్ సాంగ్ చేయనుందిని , అందుకు ఆమె ఇప్పటికే అంగీకరించిందని సమాచారం..

అలా జరిగింది..

మహేష్‌కుమార్, మంజీర హీరో హీరోయిన్లుగా వెల్లంకి దుర్గాప్రసాద్ దర్శకత్వంలో ఎవర గ్రీన్ క్రియేషన్స్ పతాకంపై ఎన్ .రవికుమార్‌రెడ్డి నిర్మించిన అలా జరిగింది.. చిత్రం విడుదల కు సిద్ధమైంది.. కాగా ఈచిత్రం టీజర్, ఆడియో విడుదల ప్రసాద్ ల్యాబ్‌లో జరిగింది.. ముఖ్యఅతిథిగా తెలంగాణ ఫిల్మ్‌ఛాంబర్ కార్యదర్శి సాయి వెంకట్ టీజర్ ఆవిష్కరించారు. నిర్మాత మాతృమూర్తి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎన్.అనసూయాదేవి పాటలను విడుదల చేశారు. దర్శకుడు వెలంకి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, ప్రేమ, సస్పెన్స్, సెంటిమెంట్, యాక్షన్ ట్విస్ట్‌తో ఆద్యంత ఆసక్తిదాయకంగా సాగే చిత్రమన్నారు. నిత్య జీవితంలో అలా జరిగింది. అన్నమాట ప్రతిచోటా వింటూనే ఉంటామని, కథకు అనుగుణంగానే టైటిల్‌ను పెట్టామని తెలిపారు. ఈనెల 22న చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్టు తెలిపారు. నిర్మాత ఎన్.రవికుమార్‌రెడ్డి, సంభాషణల రచయిత సత్యారెడ్డి, నవనీత్ యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.